



వారం రోజులయింది సునీత కనిపించి, ఏదో తెలియని ఆదుర్దా, తెలియని వెలితితో నిండిపోయింది మనసు. నిరాశగా, నిస్పృహగా, నీరసంగా అనిపించింది. ఏమిటిది, ఈ చెప్పలేని అనుభూతి పేరేమిటో, ఏమో. గజిబిజి ఆలోచనలతో కారుని నెమ్మదిగా బస్టాపు నుండి ముందుకు పోనిచ్చాడు.

ఆఫీసుకు ఎలా చేరుకున్నాడో ఆలోచనల్లో తెలియలేదు. మనసంతా అదోలా అయిపోయి ఏ పనీ చేయాలనిపించలేదు. అదృష్టవశాత్తూ ఆఫీసులో ఎక్కువ పనిలేదు. ఉన్న కాస్త పనిని త్వరగా ముగించి బాసు పర్మిషన్ తీసుకొని బయటపడ్డాడు.



## నటనలో మెరిసిన మొగ్గలు

షర్మిలా టాగూర్ కూతురు సోహా 'దిల్ మాంగే మోర్' సినిమాతో బాలీవుడ్ రంగప్రవేశం చేసింది. ఆమెతోపాటు ఆ సినిమాలో ఇంకా ఇద్దరు హీరోయిన్లున్నారు. సోహా నటన ఏమాత్రం బాగాలేదని పత్రికలు రాశాయి. ఆ సినిమా క్రెడిటంతా ఆయేషా టకియా కొట్టేసింది. ''తెరమీద సినిమా చూసినంత సులభం కాదు కెమెరా ముందు యాక్ట్ చేయడం. నా మొహాన్ని స్క్రీన్ మీద చూసుకోవడం చాలా థ్రిల్లింగ్‌గా అనిపించింది. అయితే నేను బాగా నటించలేదన్న విషయం నాకే అర్థమైంది. అయేషా చాలా ఎనర్జిటిక్‌గా నటించింది. ఆమెపై నాకెలాంటి అసూయ లేదు నిజం'' అంటోంది సోహా.

దారిలో కారాపి ప్రక్కనే ఉన్న పాన్ షాప్‌లో సిగరెట్ తీసుకొని ముట్టించి కారు దగ్గరకు వచ్చి నిల్చున్నాడు. సిగరెట్ కూడా ఎందుకో ఈ రోజు ఉత్సాహాన్ని, ఆనందన్నీ ఇవ్వటం లేదు. పదే పదే సునీత మొహం కళ్ల ముందు కనబడసాగింది. ఎప్పుడూ అనిపించలేదు. ఇలా జరుగుతుందని. తెలియని వ్యథకు లోనవుతూంది మనసు. వారం రోజులుగా కన్పించక పోయేసరికి ఏదో ఆవేదన గుండెలో గుబులు రేపసాగింది. సునీత ఆఫీసుకి ఫోన్ చేద్దామన్న కోరిక కలిగినా మళ్లీ ఇప్పటి వరకు ఎప్పుడూ చేయకపోవటం వల్ల ఎందుకో మొహమాటం అడ్డు తగిలి ఆపుతోంది. అయినా మనసులో రేగే అలజడిని అదుపులో పెట్టాలంటే ఫోన్ చేయటం ఒక్కటే సరయిన మార్గం అనుకొంటూ జేబులో ఉన్న సెల్ ఫోన్ తీసాడు. సునీత ఆఫీసులో ఫోన్ మోగుతూనే ఉంది. చాలా సేపటికి ఫోనెవరో ఆడవాళ్లు ఎత్తారు. ''సునీతగారున్నారా'' అని చాలా సంకోచంగా అడిగాడు. ''లేరు, సెలవులో ఉన్నారు. రేపు ఆఫీసుకొస్తారు. ఎవరు మాట్లాడుతున్నారో తెలుసుకోవచ్చా?'' కాస్త ఇబ్బంది పడుతూ 'శేఖర్ అని చెప్పండి'' అన్నాడు. కాస్త ఊరట కలిగింది. కారుని ఇంటివైపు పోనిచ్చాడు.

మర్నాడు రోజుకన్నా ముందే కారులో బస్టాపు దగ్గరగా ఉన్నాడు శేఖర్. మనసు పదే పదే ఉలికిపడుతూ రెట్టింపు వేగంతో కొట్టుకోనారంభించింది. తెలియని ఆతురత, చెప్పలేని ఆరాటం ఆ చల్లని వాతావరణంలో శేఖర్ని ముచ్చెమట్లు పోయిస్తున్నాయి. సునీత ఇంకా రాలేదు. ఓ పావు గంట గడిచాక గులాబి రంగు చీరలో కన్పించింది. శేఖర్ గుండె మరింత వేగంగా కొట్టుకోనారంభించింది. ఎలా మాట్లాడాలి, ఏం మాట్లాడాలి అన్న సందిగ్ధంలో కొట్టుమిట్టాడాడు కాస్సేపు. కారు దిగి సునీత దగ్గరకు వచ్చి ''హాయ్'' అన్నాడు. ''హల్లో మీరా ఎలా ఉన్నారు'' అనడిగింది. ''బాగానే ఉన్నాను'' అంటూ ఆమెను చూడసాగాడు. ''ఆఫీసుకేగా'' అనడిగాడు ఆమె.

కళ్లలోకి చూస్తూ రెప్ప వేయకుండా శేఖర్‌నే చూస్తూ అవునన్నట్టు తల వూపింది సునీత. ''అయితే రండి కార్లో డ్రాప్ చేస్తాను, నేనూ అటే ఆఫీసు కెళ్తున్నాను'', అని సమాధానం కోసం ఎదురుచూడకుండా కారు వైపు కదిలాడు. వస్తుందో రాదో అన్న సందేహం కొట్టుమిట్టాడుతున్నా వెళ్లి డ్రైవింగ్ సీట్లో కూర్చున్నాడు. కారు అద్దం లోంచి కారు వైపు మెల్లగా నడుచుకొస్తున్న సునీతను చూడసాగాడు. తలారా స్నానం చేసి వదులుగా అల్లీఅల్లని జడలో ఇమడక మొహమ్మీద నాట్యమాడుతున్న ముంగురులు, సన్నగా పెట్టిన కాటుక కళ్లకు మరింత అందాన్ని తెచ్చి పెడుతున్నాయి. అమాయకంగా కనిపించే ఆ మొహంలో ఏదో తెలియని ఆకర్షణ

కొట్టొచ్చినట్టు కనపడుతోంది.

కూర్చుని తలుపు మూసి శేఖర్ పక్క సీట్లో ఒదిగి కూర్చుంది సునీత. ఎందుకో ఈ రోజు శేఖర్ ప్రవర్తన కొత్తగా ఆత్మవిశ్వాసంతో కూడుకున్నట్టని పించింది. ఏదయినా చెప్తాడా, ఏమో అనుకుంటూ తదేకంగా చూసింది అతనిని. మాట్లాడే కళ్లు, కోటేరు ముక్కు, ఉంగరాల జుట్టు. కళ్లద్దాల్లోనుండి సూటిగా తాకే చూపు. ఫర్లేదు మనిషి అందగాడే అనుకుంది. '' ఏమిటి;? అసలు మాట్లాడ్డం లేదు?'' అన్న శేఖర్ ప్రశ్నతో ఉలిక్కిపడింది సునీత. ''ఏం లేదు. మీ డ్రయివింగ్ కాన్సంట్రేషన్ దెబ్బ తింటుందేమోనని.''

కూర్చుని తలుపు మూసి శేఖర్ పక్క సీట్లో ఒదిగి కూర్చుంది సునీత. ఎందుకో ఈ రోజు శేఖర్ ప్రవర్తన కొత్తగా ఆత్మవిశ్వాసంతో కూడుకున్నట్టనిపించింది. ఏదయినా చెప్తాడా, ఏమో అనుకుంటూ తదేకంగా చూసింది అతనిని. మాట్లాడే కళ్లు, కోటేరు ముక్కు, ఉంగరాల జుట్టు. కళ్లద్దాల్లోనుండి సూటిగా తాకే చూపు. ఫర్లేదు మనిషి అందగాడే అనుకుంది.

''అలాంటిదేమీ లేదు కానీ మీరు మాట్లాడండి'' అంటూ ఆమె వైపు చూసి నవ్వాడు శేఖర్.

''నిన్న మా ఆఫీసుకు ఫోన్ చేసారట. నా అసిస్టెంటు నిన్న రాత్రి ఫోన్ చేసి చెప్పింది. ఎందుకో?''

''ఏం లేదు చాలా రోజుల్నుండి కనపడలేదని...'' అంటూ అడి ఆమె వైపు చూస్తూ ''తప్పు చేసానా?'' అని అడిగాడు.

''లేదు లేదు ఊరికనే తెలుసుకుందామని''

''ఈవారం రోజులు, ఎక్కడికైనా వెళ్లారా?''

కాస్సేపు మౌనం రాజ్యమేలింది ఇద్దరి మధ్యలో.

''అభ్యంతరమైతే చెప్పకండి''

'' ఆహా అలాంటిదేమీ లేదు. మా అమ్మమ్మగారి ఊరెళ్లాను. అదే వెంకంపేట- పార్వతీపురం దగ్గర ఓ అందమైన పల్లెటూరు. అక్కడనుంచి రావాలని పించలేదు. కాని రాక తప్పుతుందా?''

''ఏదయినా విశేషమా?'' రోడ్డు పైనుంచి చూపు మరల్చకుండా అడిగినా శేఖర్ మనసులో ఉన్న ఆతురత తెలియకనే తెలుస్తుంది. ఆట పిట్టిస్తూ శేఖర్ మనసు తెలుసుకుందామని సునీత మెల్లగా నవ్వసాగింది.

''ఏముంది పాత కథే... మా అమ్మమ్మ ఏదో సంబంధం ఉందని మరీ మొహమాట పెట్టి పిలిచింది. అబ్బాయి విజయనగరంలో బ్యాంకు మేనేజర్‌గా పనిచేస్తున్నాడు. పర్లేదు బానే ఉన్నాడు. మీకన్నా కాస్త నలుపు, మీ అంత అందగాడు కాకపోయినా ఓకే ఫర్లేదు. కానీ సంబంధం సెటిలవలేదు.''

''ఏం కట్నకానుకల దగ్గర సమస్య ఏదయినా వచ్చిందా?''

''ఛ అదేం కాదు''

''మరి....?''

''ఆయనకు భార్య ఉద్యోగం చేయడం ఇష్టం లేదు. పెళ్లి తర్వాత నేను ఉద్యోగం మానేయాలట. అన్నీ బాగానే వున్నా అది నాకు సుతరామూ నచ్చలేదు. నాకాళ్ల మీద నేను నిలబడడం అంటే నాకు ఇష్టం. అక్కడే కుదరలేదు. అదీ సంగతి. అందుకే ఈ మధ్యే మీకు నేను కన్పడలేదు.''

''ఓహో అలాగా? బాధనిపిస్తూందా?''

''అబ్బే! అలాంటిదేం లేదు. పెళ్లిళ్లు స్వర్గంలో నిర్ణయించబడతాయి అన్నది నమ్ముతాను నేను. మీరు చెప్పండి మీ విశేషాలు?''

''ఏముంటాయి. అంతా మామూలే. మీతో చాలా విషయాలు చెప్పాలి. కాని ఇప్పుడు టైము లేదు కదా!'' అంటూ ఆగి '' ఒక రిక్వస్టు. చెప్పనా? పోనీలేండి. మీరు ఒప్పుకోరేమో!''

''ఒప్పుకోనివి మీరడగరని నాకు తెలుసుగాని, చెప్పండి.''

''మీతో నా వ్యక్తిగత సమస్య గురించి చర్చించాలని అనుకొంటున్నాను. సాయంత్రం ఆరింటికి నాతో కాఫీ తాగటానికి దసపల్లా హోటల్‌కి రాగలరా, మీ కభ్యంతరంలేకపోతేనే'' కాసేపాలోచించి ''సరే కాని ఎక్కువ సేపు ఉండలేను. ఎక్కువలో ఎక్కువ ఓ గంట సరేనా'' అంది సునీత.

ఎగిరి గంతేసినంత పనిచేసాడు శేఖర్. ''థేంక్యు... థేంక్యూ'' అంటుండగానే సునీత నవ్వుతూ ''మా ఆఫీసు వచ్చేసింది ప్లీజ్ కారు ఆపండి'' అంది. కారు దిగి బయటకు నడుస్తూ ''సాయంత్రం కలుద్దాం'' అని వేగంగా ఆఫీసులోకి వెళ్లిపోయింది. కారును ముందుకు పోనిచ్చాడు శేఖర్.

***

సాయంత్రం హోటల్లో తన ఎదురుగా కూర్చుని కాఫీ తాగుతున్న సునీతను చూస్తున్న శేఖర్ చెప్పనా, వద్దా చెపితే ఎలా స్పందిస్తుందో ఏమో అని తీవ్రంగా ఆలోచిస్తున్నాడు. ఇంతలో ''మనమొచ్చి అరగంట అయింది. టిఫిన్ చేసాం. కాఫీ కూడా అయిపోవచ్చింది. అసలు ఏ విషయం మాట్లాడాలని పిలిచారో చెప్పండి'' అన్న సునీత మాటలు విని నవ్వాడు.

''విని మీరు నవ్వకూడదు మరి.''

''సరేనండి.చెప్పండి''

''అసలు సంగతేమిటంటే రేపు నేను ఓ పెళ్లి చూపులకి వెళ్లాలి. నేను వెళ్లదలచుకోలేదు. కారణం ఏమిటంటే'' అని కాసేపు ఆగి గంభీరంగా వింటున్న సునీత మొహంలోకి చూసాడు.

''చెప్పండి, ఆగిపోయారే?''

''నేనొక అమ్మాయిని ప్రేమించాను, కానీ...''

సునీత మొహంలో రంగులు మారటం గమనించాడు శేఖర్.

''కానీ...''

''అదే ... ఈ ప్రేమ విషయం ఆ అమ్మాయికి ఇంకా చెప్పలేదు. అంతా వన్ సైడెడ్ ప్రేమే.''

''సరే ఇప్పుడు మీ సమస్యేమిటి?'

''పెళ్లిచూపులకు వెళ్లకండా ఉండలేను, అమ్మ-నాన్న ఊరుకోరు. వెళ్లితీరాల్సిందే. ప్రేమించిన అమ్మాయికి చెప్పకపోవటం తప్పే, కాని ఆ అవకాశం రాక ఆమెకు చెప్పలేదు. ఆ అమ్మాయేమంటుందో అదొకటి. రెండో సమస్య ఇదిగో రేపటి పెళ్లిచూపుల్ని తప్పించుకోవటం ఎలా? అన్నది''


''నేను పరిష్కారం చెప్పగలనని ఎలా అనుకున్నారు?'' అంది నవ్వుతూ.

''ఏమో అలా అనిపించింది అంతే. నా కెందుకో మీరు చెప్పగలరనిపిస్తోంది. అందుకే మిమ్మల్ని ఇబ్బంది పెట్టాను.''

''ఆ పెళ్ళి చూపుల్లో అమ్మాయితో ఏకాంతంలో మాట్లాడి మీ విషయం చెప్పండి. అప్పుడు అపార్థాలకు అవకాశం వుండదు కదా?''

''అయినా అంతవరకు వెళ్లి వాళ్లను ఏ కారణం లేకుండా ఇబ్బంది పెట్టాలా చెప్పండి''

''మరి... ఇంకోలా చేస్తే... మీరు ప్రేమించిన అమ్మాయికి మీ ప్రేమ విషయం చెప్పి, ఆ విషయం మీ తల్లిదండ్రులకు చెప్పి.. ఆ పెళ్లి చూపులు ఆపా



చ్చగా?''

''ఆ అమ్మాయికి చెప్పేయ్యమంటారా నా ప్రేమ విషయం?'' అంటూ సునీత కళ్లల్లోకి చూసాడు శేఖర్. సునీత కాస్త తడబడింది.

మరోవైపు చూస్తూ ''అంతేకదా! ఇంతకీ ఎక్కడ జరగబోతున్నాయి మీ పెళ్లిచూపులు?''

''అమ్మాయి పేరు రాణి. ద్వారకానగర్‌లో రెండోవీధిలో తెలుగు ప్రొఫెసర్ సుబ్రహ్మణ్యంగారి అమ్మాయట.''

గలగల నవ్వేసింది సునీత. హఠాత్తుగా ఆమె నవ్వటం చూసి శేఖర్ నివ్వెరపోయాడు. ప్రశ్నార్థకంగా చూసాడు.

''మరేం లేదు. ఇష్టం లేకపోయినా వివరాలు బాగానే గుర్తుపెట్టుకున్నారని నవ్వొచ్చింది.''

''ముభావంగా ఉండిపోయాడు శేఖర్. ఇంతలో వెయిటర్ బిల్ పట్టుకొచ్చాడు. బిల్ చెల్లించాడు.

''మిమ్మల్ని బాధ పెడితే క్షమించండి. నా ఉద్దేశం అది కాదు'' అని ఆగి '' ఇలా అడుగుతున్నానని మరోలా అనుకోకపోతే ఓ విషయం అడగొచ్చా?''

శేఖర్ ఆమెనే చూస్తూ ''అడగండి... నేనేం అనుకోను.''

''మీరు ప్రేమిస్తున్న అమ్మాయి ఎవరో తెలుసుకోవచ్చా? ఏదో కుతూహలం అంతే. అంటే విశాల దృక్పథంతో ఇంత బాగా ఆలోచించే ఓ మంచి వ్యక్తిప్రేమను పొందే ఆ అదృష్టవంతురాలెవరో తెలుసుకోవాలని.''

శేఖర్ నుదిటిపైన చెమటల్లు పట్టాయి. చెప్పేద్దామా అని అనిపించింది. కానీ ఎందుకో కాస్త ఇబ్బందిగా ఫీల్ అయ్యాడు.

''చెప్తాను. ఇవాళ వద్దు, నాకు చెప్పటానికి ధైర్యం చాలటం లేదు. మీరు మరోలా అనుకోకూడదు ప్లీజ్.''

మౌనంగా శేఖర్ కళ్లల్లోకి చూస్తున్న సునీతకు ఏవేవో అర్థాలు స్ఫురించాయి. ఏమిటి ఈ మనిషి. ఈ కాలంలో కూడా ఇలాంటి వాళ్లున్నారా అనుకుంది. అతను పడుతున్న గాబరా చూసి హాయిగా నవ్వింది. అదే నవ్వుతో ''సరే ! అలాగే కానివ్వండి. నా సలహా ఏమిటంటే రేపు పెళ్లిచూపులకు వెళ్లండి. అంతా మంచే జరుగుతుంది. మీ సమస్య కూడా పరిష్కారమవుతుందని నా గట్టి నమ్మకం.''

చేతి గడియారం చూసి ''ఇక నే వెళ్లొస్తాను. చాలా సేపయింది. సరేనా! ఆల్ ది బెస్ట్'' అంటూ లేచి నిలబడింది. ''పదండి మిమ్మల్ని ఇంటి దగ్గర దింపేస్తాను'' అంటూ శేఖర్ లేచి నిలబడి ఆమెను అనుసరించాడు. సునీత కంగారుపడుతున్నట్టుగా ''వద్దండి. నేను ముందు మా బాబాయి వాళ్లింటికి వెళ్లి కాస్సేపాగి ఇంటికెళతాను. మళ్లీ కలుద్దాం. బై'' అంటూ వడివడిగా నడుచుకుంటూ వెళ్లిపోయింది. ఆమె వెళ్లిన వైపే చూస్తూ ఉండిపోయాడు శేఖర్.

మరుసటి రోజు పెళ్లిచూపుల కార్యక్రమంలో ఇబ్బందిగా కూర్చున్నాడు శేఖర్. శేఖర్ తండ్రి రమాపతి, రాణి తండ్రి సుబ్రహ్మణ్యం మాట్లాడుకొంటున్నారు. ఎదురుగా ఉన్న పత్రిక తీసిచూడడం మొదలుపెట్టాడు శేఖర్.

''టిఫిన్ తీసుకోండి బాబూ'' అని రాణి వాళ్లమ్మ టీపాయి మీద అందరికీ ప్లేట్లు తెచ్చిపెట్టింది. ఇబ్బందిగా మొహం పెట్టాడు శేఖర్. ఏదో తిన్నాననిపించుకున్నాడు. మాటల్లోపడి అందరూ తన ఉనికినే మరిచిపోయినట్టనిపించింది శేఖర్‌కి. వియ్యంకులైపోయినట్టుగా రమాపతి, సుబ్రహ్మణ్యం లోకాన్ని మరిచిపోయి మాటల్లో పడ్డారు. ఆడవాళ్ల సంగతి ఇక అడగక్కర లేదు. వాళ్లు కూడా కబుర్లలో పడ్డారు. క్షణమొక యుగంలా గడుస్తోంది. సునీత గుర్తుకు రావటం మొదలుపెట్టింది. ఇలా అందరి మధ్యా జోకర్‌లా బోర్ అవమనా ఆ అమ్మాయి పెళ్లిచూపులకెళ్లమని సలహా ఇచ్చింది. అనుకుంటూండగా హఠాత్తుగా మాట్లాడుతున్న వారంతా ఒక్కసారిగా ఊరుకున్నారు. పత్రిక చూస్తున్న శేఖర్‌కి అమ్మాయి వచ్చిందని తెల్సిపోయింది. అయినా పట్టించుకోనట్టుగా పత్రిక చూస్తూ కూర్చున్నాడు.

''అబ్బాయికి కాఫీ ఇవ్వమ్మా'' అన్న మాటలతో తన దగ్గరికి అమ్మాయి నడిచి వస్తుందనటానికి నిదర్శనంగా కాలి పట్టీల మువ్వల చప్పుడు దగ్గరవసాగింది. ''కాఫీ తీసుకోండి'' అన్న మాటతో పత్రికను టీపాయి పైన పెట్టేసి కాఫీ కప్పు ట్రే నుండి తీసుకుంటూ యథాలాపంగా ట్రే పట్టుకున్న అమ్మాయి వైపు చూశాడు.

''అబ్బాయికి కాఫీ ఇవ్వమ్మా'' అన్న మాటలతో తన దగ్గరికి అమ్మాయి నడిచి వస్తుందనటానికి నిదర్శనంగా కాలి పట్టీల మువ్వల చప్పుడు దగ్గరవసాగింది. ''కాఫీ తీసుకోండి'' అన్న మాటతో పత్రికను టీపాయి పైన పెట్టేసి కాఫీ కప్పు ట్రే నుండి తీసుకుంటూ యథాలాపంగా ట్రే పట్టుకున్న అమ్మాయి వైపు చూశాడు.

''సునీతా! మీరా?'' షాకయినట్టుగా గొంతు ధ్వనించింది. అందరి చూపులు ఒక్కసారిగా శేఖర్ వైపు తిరిగాయి.

''అవును నేనే శేఖర్‌గారూ!''

''మరి రాణి అని చెప్పారు కదా అమ్మాయి పేరు?''

''నా పేరే అది. నా పూర్తి పేరు సునీతా రాణి. ఆఫీస్‌లో అందరూ సునీత అని ఇంట్లో రాణీ అని పిలుస్తారు.''

శేఖర్ ఇంకా షాక్ నుండి కోలుకోనట్లు తెల్లబోయిన అతని మొహం చెబుతోంది. సునీత చుట్టూ ఉన్న అందరితో '' ఏమీ అనుకోకపోతే మేమిద్దరం కాస్త ఏకాంతంలో మాట్లాడుకోవాలి. ప్లీజ్ పక్క రూంలోకి కాస్సేపటి కోసం వెళతారా'' అనగానే అందరూ పక్క గదిలోకి వెళ్లిపోయారు.

ఎదురుగా సోఫాలో కూర్చుంటూ ''ఇప్పుడు చెప్పండి'' అంది సునీత.

''మీకు అన్నీ తెలిసి కూడా నేను చూడబోయే పెళ్లిచూపుల్లో అమ్మాయి మీరేనని చెప్పలేదు. ఇదేమయినా బాగుందా? ఫ్రెండ్‌ని మోసం చేసినట్టు కదా?''

''పెళ్లిచూపుల్లో ఏ అమ్మాయైతేనేం? మీరు ప్రేమించిన అమ్మాయి కదా ముఖ్యం. ఆ అమ్మాయిని నేను కానప్పుడు, పెళ్లి చూపుల్లో సునీత అయినా, రాణీ అయినా తేడా ఏముంది?''

''మీతో ఎలా చెప్పను సునీత గారూ?'' అంటున్న శేఖర్‌ని వారిస్తూ ''నువ్వు అనండి, నన్ను మీరు అనకండి ప్లీజ్'' అంది సునీత.

''సరే! కానీ సునీతా రాణి, నే చెప్పేదేమిటంటే నాకయితే మాత్రం సునీతకు రాణికి మధ్య ఆకాశానికి భూమికి ఉన్నంత తేడా ఉంది. కారణం ఏమిటంటే రాణి నాకు ఓ అపరిచితురాలైన అమ్మాయి, తెలియని ఓ పెళ్లికూతురు. అంతే! కానీ... సునీత అలాకాదు కదా''

''అలాగా? మరి సునీతకు అంత ప్రాముఖ్యత ఉన్నప్పుడు మీరు ప్రేమించిన అమ్మాయి పేరు చెప్పడానికి ఎందుకంత వెనకాడారు? చెప్పొచ్చు కదా? అందుకే మీకు సర్ప్రైజ్ చేద్దామని మీరు పెళ్లిచూపులకు వస్తుంది మా ఇంటికేనని చెప్పలేదు.''

''గడుసు పిండానివే! కానీ సునీతా! ఎలా చెప్పను నేను ప్రేమిస్తున్న అమ్మాయివి నువ్వేనని. చెప్పడానికి ధైర్యం చాల లేదు. నేను నీ అంత గడుసుని కానుగా.''

''కరక్టే! మీరు నిజంగా అమాయకులే, చాలా మంచివారే. నాకు తెలుసు మీ మనసులో ఉన్న అమ్మాయిని నేనేనని. నేను శెలవులో ఊరికి వెళ్లినప్పుడు నా కోసం ఎదురుచూసినట్లు చెప్పిన మీ కళ్లల్లోకి చూసాక నాకు అర్థమయింది. నేను పెళ్లిచూపుల కాల్పనిక కథ చెప్పాను. మీ ముఖం నాకు చాలా విషయాలను చెప్పింది. అలాగే హోటల్లో మీ ప్రేయసి పేరు చెప్పడానికి మీరు జంకిన తీరు మీరు చెప్పకపోయినా అన్ని విషయాలు నాకు తెలియజేసింది. మీ సద్గుణాల గురించి చెప్పి మీ మనసులోని మాట రాబట్టాలనుకున్నాను కాని మీరు బయటపడలేదు. మీరు మీ ప్రేయసి పేరు చెప్పి ఉంటే నేనే రాణినని చెప్పేదానిని.''

దగ్గరగా వచ్చి సోఫాలో కూర్చున్న శేఖర్ మొహంలో మొహం పెట్టి కాటుక వల్ల మరింత పెద్దగా కనిపించే కళ్లను ఇంకా పెద్దగా చేస్తూ ''తప్పు చేసానా?'' అని శేఖర్‌లా అడిగేసరికి ఉప్పెనలా వచ్చే నవ్వుని ఆపుకోలేకపోయాడు. గట్టిగా నవ్వేసాడు. అతనితో వంత కలిపింది సునీత.

నవ్వుల శబ్దం విని పక్క గది నుండి రమాపతి, సుబ్రహ్మణ్యంతోబాటు అందరూ వచ్చి, వెన్నెల్లా హాయిగా నవ్వుతున్న జంటను చూసి తృప్తిగా ఊపిరి పీల్చుకున్నారు.

★